www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468
# రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 132 | ఆదివారం 20 సెప్టెంబరు 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాటోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00

## భారత యువత సత్తాకుస్టార్టప్ నిదర్శనం

**20వ రోజ్ గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ**
**భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ**
**చిన్ననగరాల్లోనూ స్టార్టప్లు వస్తుండటం శుభపరిణామం అన్నప్రధాని**
**రూ. లక్షకోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన ప్రారంభం**
**కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన**



దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్ కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతి పెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు.

### వరంగల్ ఎయిర్పోర్టుకు మంచి పేరు సూచించండి
## ప్రజల నిర్ణయం సీఎం రేవంత్

**ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ**
**భూసేకరణ కోసం రూ.295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత**
**మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్ లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరను సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వంసాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్ హౌస్లు, కుటుంబ ప్రయోజనాల పైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు

### ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు,
## ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు

**: హరీశ్ రావు**

**శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం**
**గత మూడేళ్లలో ఏపీ718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు**
**రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం**
**నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ**



2వ పేజీలో...

**హైదరాబాద్19:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని





### రేవంత్ రెడ్డి, కేటీఆర్ ప్రాణ,
## ధన, దాన దోస్తులు

**ఏఐసీసీకి కప్పం కట్టేందుకే భూదోపిడీపై బీఆర్ఎస్ తో బేరసారాలు షురూ అయ్యాయి**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

*హైదరాబాద్ 19:* కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్మాట్లాడుతూ అన్నీ ఆధారాలున్నాక ఎందుకు చర్యలు తీసుకోవడం లేదుకాంగ్రెస్ నేతలను ఫాంహౌజ్ కు పంపడం పక్కా రాజకీయ డ్రామానేఖైరతాబాద్ ఉప ఎన్నిక అనివార్యం.ముస్లిం ఓట్లతో కాంగ్రెస్ గెలవాలని చూస్తోందిమెజారిటీ హిందూ ఓటర్లు ఐక్యంగా ఉండలేరని కాంగ్రెస్ ధీమామజ్లిస్ మద్దతుతో కాంగ్రెస్ గెలవాలని స్కెచ్ వేస్తోంది.హిందూ ఓటర్లరా కాంగ్రెస్, బీఆర్ఎస్,

2వ పేజీలో...

## దానం నాగేందర్పై కోర్టు తీర్పు...

**కేసీఆరు చెంపపెట్టు అన్నమహేశ్ కుమార్ గౌడ్**
**తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆరేనని విమర్శ**
**ప్రభుత్వాలను కూల్చివేయడం బీజేపీ కి అలవాటుగా మారిందని ఆగ్రహం**
**దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని మండిపాటు**
**ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ దేనని ధీమా**

**హైదరాబాద్19:** దానం నాగేందర్పై అనర్హత పిటిషన్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్. కేసీఆర్ కు చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యా నించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని తీవ్రంగా విమర్శించారు. కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఎన్నిక ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్దేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు."గతంలో టీడీపీ టికెట్పై గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ టికెట్పై గెలిచిన సబిత ఇంద్రారెడ్డిని బీఆర్ఎస్ లో చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చింది కేసీఆర్ కాదా?" అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్, బీజేపీ



ఇద్దరూ ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు..

## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు ,కిషన్ రెడ్డి

**పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపెట్టు అన్న కిషన్ రెడ్డి**
**గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు**
**భూదందాలు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని విమర్శ**

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లా డిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణాలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరా యింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండి పడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా



## దశాబ్ద కాలం తర్వాత ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు



2వ పేజీలో...

**హైదరాబాద్ 19:** అక్టోబర్ 9న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్టీసీ కార్మిక లోకం స్వచ్ఛందంగా పాల్గొనాలి మంత్రి పొన్నం ప్రభాకర్. గత ప్రభుత్వ హయాంలో కాలరాసిన ఆర్టీసీ కార్మిక సంఘాల హక్కులను ప్రజాపాలన ప్రభుత్వం తిరిగి పునరుద్ధరిస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.దాదాపు దశాబ్దం తర్వాత తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరగబోతున్నాయని మంత్రి తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాల చివరి గుర్తింపు ఎన్నికలు 2016 జూలై 19న జరిగాయని, ఆ తర్వాత ఎన్నికలకు అవకాశం లేకుండా పోయిందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషించాయని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ కోసం పోరాడిన అదే కార్మిక సంఘాల హక్కులను గత ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడిందని అన్నారు.కార్మిక సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా గుర్తింపు కల్పించే ఎన్నికలు జరగకుండా గత

## భారీగా పోలీసుల మోహరింపు

2వ పేజీలో...

**జన్వాడలోని కేటీఆర్ ఫామ్ హౌస్ వద్ద ఉద్రిక్తత**
**ప్రజాభవన్ నుంచి అక్కడకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు**
**భూములను ఆక్రమించారంటూ కాంగ్రెస్ నేతల ఆరోపణ**



రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు సంబంధం చినదిగా చెబుతున్న జన్వాడ ఫామ్హౌస్, ఆ పరిసర ప్రాంతాల్లోని భూముల కేటాయింపులపై నిజానిజాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కాంగ్రెస్

రిపబ్లిక్ హిందుస్థాన్ తెలుగు దినపత్రిక
R. HINDUSTAN
ఆదివారం 20 సెప్టెంబరు 2026


## రేవంత్ రెడ్డి, కేటీఆర్ ప్రాణ,ధన, దాన దోస్తులు

మొదటిపేజీ తరువాయి...

మజ్లిస్ కుట్రలను గమనించండిహిందూ ఓటర్ల సత్తా ఏమిటో ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో చూపండి.కేటీఆర్ చిన్నప్పటి దోస్తులతో క్విడ్ ప్రో కో దందా చేస్తున్నరుఒక ఫ్రెండ్ తో సెంట్రో చెప్పుల వ్యాపారం పెట్టించాడు ఆ వ్యాపారాన్ని అంబానీకి అప్పగించాడు.ఇంకో ఫ్రెండ్ ఫాంహౌజ్ ను లీజుకు తీసుకున్నడు ప్రతిఫలంగా హుస్సేన్ సాగర్ ఎఫ్ టీఎల్ పరిధిలో బిల్డింగ్ కు పర్మిషన్లు ఇచ్చాడు.ఇంకో ఫ్రెండ్ తో కొత్తూరులో లాజిస్టిక్ పార్క్ పెట్టిస్తాడు మరో ఫ్రెండ్ తో హోటల్, మెడికల్ డివైజెస్ వ్యాపారం పెట్టించాడు లాభాలు మాత్రం తానే కొట్టేస్తున్నడు.నిజాం కాలేజీ ఫ్రెండ్ కు ఖానాపూర్ టిక్కెట్ ఇస్తడు సిట్టింగ్ ఎమ్మెల్యేను గాలికొదిలేసిండు.ఫ్రెండ్స్ తో క్విడ్ ప్రో కో దందా చేస్తున్న వ్యక్తి కేటీఆర్.ఏపీలో డీఎస్సీపై అసెంబ్లీలోనే చర్చ జరిగిందిడీఎస్ సి అక్రమాలపై ఆధారాలుంటే చూపాలికేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

## దశాబ్ద కాలం తర్వాత ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని మంత్రి ఆరోపించారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం కార్మిక సంఘాల గుర్తింపు ప్రక్రియను కొనసాగించకుండా కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందన్నారు.ప్రజాపాలనలో ఆర్టీసీకి పునర్జీవం:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీకి సంబంధించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని మంత్రి తెలిపారు. కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి హక్కులను కూడా పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.తాజాగా కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అక్టోబర్ 9న ఆర్టీసీ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. కార్మిక సోదరులందరూ స్వచ్ఛందంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

## మరిపెడకు నూతన సివిల్ కోర్టు మంజూరులో సురేందర్ రెడ్డి కృషి కీలకం

### ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



**మరిపెడ 19:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు రవి నాయక్ అధ్యక్షతన మరిపెడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. మరిపెడ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన నూతన సివిల్ కోర్టును మంజూరు చేయించడంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి కృషి ఎంతో కీలకమని అన్నారు. కోర్టు ఏర్పాటుతో ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కానున్నాయని తెలిపారు.సురేందర్ రెడ్డి సహకారంతో, తన నాయకత్వంలో మరిపెడ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, టౌన్ అధ్యక్షులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలన చేతగాక...సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్

### హై కోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు
### పార్టీ ఫిరాయింపుల సూత్రధారి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదు
### మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి.



**జగిత్యాల 19:** తెలంగాణ రాష్ట్రంలో పాలన చేతగాక సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని, ఎమ్మెల్యేల పార్టీ కిరాయింపుల కేసులో హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని మాజీ మంత్రి, టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా మాజీ చైర్పర్సన్ దావ వసంత – సురేష్ తో కలిసి విలేకరుల సమావేశంలో శనివారం మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో దుర్భిక్ష పరిస్థితుల్లో ఉన్న రైతాంగానికి నీరు ఎలా అందించాలని ఆలోచించకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అన్నారం సుందిల్ల పంపు హౌస్ లు రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవచ్చని ఎన్ డి ఎస్ ఏ పేర్కొందని తెలిపారు. తెలంగాణ ను కరువు నుండి కాపాడే అవకాశం ఉన్నప్పటికీ, కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీరిస్తే కేసీఆర్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనని, భేషజాలకు పోయి పంపు ఆన్ చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ విద్యుత్ ఉత్పత్తిని నాలుగింతలు చేసి, వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేశారని, 24 గంటల ఉచిత విద్యుత్తును రేవంత్ రెడ్డి ఎందుకు సరఫరా చేయడం లేదని విమర్శించారు. ఇది మీ చేతగాని పాలనకు నిదర్శనం కాదా..అని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీ నడిపి, కనీసం రైతులను ఏవిదంగా ఆదుకోవాలనే తీర్మానం చెయ్యలేదని విమర్శించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ పై వేటు పడబోతుందని ముందే ఊహించిన విషయమేనని, ఒక పార్టీ బీ ఫారం నుండి గెలిచి మరో పార్టీ బీ ఫారం పై పోటీ చేసిన నాగేందర్ పై వేటు పడిన విషయం అసెంబ్లీలో చర్చకు రాకుండా చేసి, కెసిఆర్ భూమిపై పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ కు కిలోమీటర్ దూరం లో భూమి కబ్జా చేసుకున్నారంటూ రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా కెసిఆర్ పై బట్ట కాల్చి మీదేస్తున్నారని, కేసీఆర్ కు ఉన్నది కేవలం 67 ఎకరాలు భూమి మాత్రమేనని,రేవంత్ రెడ్డి కుటుంబానికి వందల ఎకరాలు భూమి ఉందని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 200 మంది దళితులకు అసైన్డ్ భూములు ఇచ్చారని, అందరికీ పట్టాదారు పాసు బుక్కులు కలిగి ఉండి, విద్యుత్ కనెక్షన్, రైతు బంధు పొందుతున్నారన్నారు.రేవంత్ రెడ్డి అసమర్థ పాలన..రాష్ట్రానికి శాపంగా మారిందని, ఆరు గ్యారంటీల హామీల అమలులో వైఫల్యం చెందారని విమర్శించారు.దానం నాగేందర్ పై హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, రైతుల సమస్యలు చర్చకు రాకుండా అడ్డుకుంటున్నారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల్లో పేర్కొన్న ఆస్తుల కన్నా ఎక్కువ ఉంటే ప్రభుత్వం తీసుకోవాలని కేటీఆర్ సవాలు విసిరారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపులకు స్క్రీన్ ప్లే డైరెక్షన్ అంతా రేవంత్ రెడ్డి యే నని విమర్శించారు.రాజ్యంగాన్ని పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీని విమర్శించే హక్కు రేవంత్ రెడ్డికి లేదని రాజ్యాంగంపై ఏ మాత్రం గౌరవం ఉన్నా ముఖ్యమంత్రి పదవి నుండి రేవంత్ రెడ్డిని తొలగించాలని కోరారు.రాజ్యాంగ ప్రకారం రాగ ద్వేషాలకు అతీతంగా ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని, తక్షణమే రేవంత్ రెడ్డి ని సీఎం పదవి నుండి తొలగించాలన్నారు.రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు.ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేసినరేవంత్ రెడ్డి నైతికంగా పదవిలో కొనసాగే హక్కు లేదని, కేసీఆర్ ప్రాణాన్ని ఫణంగా పెట్టిన కెసిఆర్ పై రేవంత్ ఆరోపణలు చేస్తు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి కి వ్యవసాయంపై అవగాహన లేదని, ఎల్ నినో ప్రభావం నుండి రైతులను ఆదుకునేందుకు కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీటిని తరలించాలని, నిర్దిష్ట సమయాల్లో విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా
## పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

### కోరుట్ల పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల 19:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన బద్ధత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జగిత్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రస్తుతం జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని, మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు మార్గాలను ముందుగానే పరిశీలించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. పాత నేరస్తుల కదలికలను గమనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఎస్పి వెంట కోరుట్ల సి.ఐ లక్ష్మీనారాయణ, ఎస్.ఐ శ్యామ్ రాజ్ ఉన్నారు.

## కేటీఆర్ ఫామ్ హౌస్ వైపు బయలుదేరిన కాంగ్రెస్ ఎంపీలు, కీలక నేతలు..

మొదటిపేజీ తరువాయి...

ఎంపీలు, ముఖ్య నాయకులు ప్రజాభవన్ నుంచి అక్కడికి బయలుదేరారు. బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుల కుటుంబాలు నిబంధనలకు విరుద్దంగా భూములను ఆక్రమించారనే ఆరోపణల నేపథ్య ంలో కాంగ్రెస్ బృందం ఈ పర్యటనకు పిలుపు నిచ్చింది. కాంగ్రెస్ నేతల పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు, గొడవలు చోటు చేసుకోకుండా పోలీసు యంత్రాంగం ఫామ్ హౌస్ పరిసరాల్లో ముందస్తుగా భారీగా బలగాలను మోహరించింది. మార్గమధ్యంలో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. మరోవైపు, జన్వాడ ఫామ్ హౌస్ భూమి తన సొంత ఆస్తి అని, కేటీఆర్కు అందులో ఎటువంటి యజమాని హక్కులు లేవని, కేవలం లీజుకు మాత్రమే ఇచ్చానని యజమాని ప్రదీప్ రెడ్డి నిన్న స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## వరంగల్ ఎయిర్పోర్టుకు మంచి పేరు సూచించండి ప్రజల నిర్ణయం సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి...

తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. మూడు ప్యాకేజీల్లో పనులు విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ.213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్ స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్ లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు : హరీశ్ రావు

ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.



## మిగిలిన 9 మంది ఎమ్మెల్యేలు సేఫ్

**హైదరాబాద్ 19:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేసినప్పటికీ,కాంగ్రెస్ వైపు వెళ్లిన మిగిలిన 9 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రం పూర్తిగా సేఫ్ జోన్‌లోనే ఉన్నారు.దానం నాగేందర్ కాంగ్రెస్ బి-ఫామ్ పై సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేయడమే పార్టీ ఫిరాయింపునకు తిరుగులేని చట్టపరమైన ఆధారంగా మారింది.మిగిలిన 9 మంది ఎమ్మెల్యేలు అధికారికంగా కాంగ్రెస్‌లో చేరినట్లు ఎలాంటి పత్రాలు గానీ,వేరే పార్టీ బి-ఫామ్‌లు గానీ దాఖలు చేయలేదు.కేవలం కండువాలు కప్పుకోవడం,ఫోటోలు,పేపర్ క్లిప్పింగులు మాత్రమే కోర్టుల్లో చట్టబద్ధమైన ఫిరాయింపు సాక్ష్యాలుగా నిలబడవని సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టం చేస్తున్నాయి.అసెంబ్లీ రికార్డుల్లో వారంతా ఇప్పటికీ బీఆర్ఎస్ సభ్యులుగానే ఉన్నారు. దీంతో బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నప్పటికీ, మిగిలిన 9 మంది ఎమ్మెల్యేల సభ్యత్వాలకు తక్షణమే ఎలాంటి న్యాయపరమైన ముప్పు లేదని న్యాయనిపుణుల అంచనా.. ఆ 9 మందిలో ఒకరు ఇప్పటికే బీఆర్ఎస్‌లో మళ్లీ కలసిపోయారు.

## మహిళా సాధికారతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
### జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల19:** మహిళా సాధికారతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని వంజరుపల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీపార్వతి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.వంజరిపల్లి గ్రామ ఉప సర్పంచ్ తిరుపతి కి ఇటీవలె గుండె శస్త్ర చికిత్స కాగా వారిని జగిత్యాల ఎమ్మెల్యే పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ...మహిళల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, మహిళల సాధికారతే ప్రభుత్వ ధ్యేయమని, మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో పాటు వడ్డీ లేని రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల రూరల్ ఎస్ఐ ఉమా సాగర్ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, గ్రామ సర్పంచ్ గంగమల్లయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ లు దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల ముకుందం, జగిత్యాల రూరల్ తహసిల్దార్ హకీం, వివిధ గ్రామాల సర్పంచులు వంశీ, మాజీ ఎంపీటీసీకూడుకల లక్ష్మణ్,, ఎంపీఓ రవి బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డీలర్ రవి, మాజీ ఉప సర్పంచ్ హరీష్, మాజీ సర్పంచ్ గంగారం, ఏఈ విజయ్, ఏపిఎం రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ఉపాధ్యక్షులు సాయి, అధికారులు, మహిళ సమాఖ్య సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు ,కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి...

ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ముందుకు సాగాలి

**– ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్**



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 19:** గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోజ్ ఫంక్షన్ హాల్ లో ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలోని సర్పంచులకు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ శిక్షణ కార్యక్రమానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిలో స్థానిక సంస్థలు, ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమన్నారు. గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలన్నారు. రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ ఇన్ చార్జి, నేషనల్ సెక్రెటరీ బి. సుభాష్ యక్కర మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ వ్యవస్థ లక్ష్యాలు, గ్రామస్థాయిలో స్థానిక పాలన ప్రాధాన్యత, సర్పంచులు నిర్వహించాల్సిన బాధ్యతలపై సర్పంచులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా సర్పంచులు చొరవ చూపాలన్నారు. గ్రామసభలను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. నియోజకవర్గ ఇంచార్జి శ్యాంనాయక్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర పోషించాలని, ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికితీసుకెళిపరిష్కారానికి కృషిచేయాలనిసూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోరే సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ సుద్దాల శ్రీనివాస్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ హర్షత్ హుస్సేన్, మండలాల అధ్యక్షులు, డీసీసీ కార్యవర్గ సభ్యులు, =ఈూ=ూ రాష్ట్ర చైర్మన్ మార్కా రాజేంద్ర ప్రసాద్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిర, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాఫర్, జోనల్ కోఆర్డినేటర్ నవీన్, నేషనల్ ట్రైనర్లు జ్యోత్స్న నాయక్, సమీనా, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు – జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 19:** ప్రజలకు సేవలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ కార్యాలయాలలో పని చేసే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సరైన అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్లపై చర్యలు తీసుకోవాల్సిందిగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులకు చరవాణి ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ




ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తూ విధుల పట్ల సమయపాలన పాటించని, తరచుగా విధులకు గైర్హాజరయ్యే ఉద్యోగులు ఎవరైనా ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# శాతవాహనలో పరిశోధనా ప్రతిపాదనలపై సదస్సు





**కరీంనగర్ సెప్టెంబర్ 19:** శాతవాహన విశ్వవిద్యాలయంలో ఐక్యూఏసీ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా "పరిశోధనా ఫలితాల సమర్పణ, ప్రభావవంతమైన పరిశోధనా ప్రతిపాదనల రచన'' అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ ముఖ్య వక్తగా హాజరై పరిశోధనా ప్రతిపాదనల రూపకల్పనపై దిశానిర్దేశం చేశారు. సమాజానికి, సైన్స్‌కు ఉపయోగపడే నూతన అంశాలను ఎంపిక చేసి, స్పష్టమైన లక్ష్యాలు, సమగ్ర సాహిత్య సమీక్ష, పటిష్టమైన ప్రాజెక్టు ప్రణాళిక, సరైన డేటా సేకరణ--విశ్లేషణ పద్ధతులతో పరిశోధన చేపట్టాలని సూచించారు. మెరుగైన ఆలోచనా వ్యూహాలను క్రమపద్ధతిలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, అధ్యాపకులు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ వి. శ్రీరంగ ప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# పర్యావరణ సమతుల్యత కోసం వెదురు సాగు చేయండి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



**జయశంకర్ భూపాలపల్లి,సెప్టెంబర్ 19:** పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి ఉపాధి అవకాశాలను పెంచడంలో వెదురు సాగు కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వెదురును 'పచ్చని బంగారం'గా అభివర్ణిస్తూ, దాని సాగు, వినియోగం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెదురు వేగంగా అభివృద్ధి చెందే సహజ వనరుగా ఉండటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహద పడుతుందన్నారు. వెదురుతో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా సంప్రదాయ వృత్తిదారులు, మేదర సంఘాల సభ్యులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. వెదురు సాగును ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వెదురు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు, ఆధునిక డిజైన్‌లు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై దృష్టి సారిస్తే సంప్రదాయ వృత్తిదారులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేదర సంఘ నాయకులు గైని చంద్రశేఖర్, బూర పద్మ, చందా ప్రసాద్, కుంచనపల్లి శ్రీధర్, రాజయ్య, శంకరయ్య, సంపత్, మన్కు జయ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా మేదర సంఘ నాయకులకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇ. ఇందిర కృతజ్ఞతలు తెలిపారు.

# సమగ్ర సాగుతో అదనపు ఆదాయం


**పంటకు తగ్గట్టే ఎరువుల వినియోగించాలి**
**వ్యవసాయ అధికారి వినయ్‌రెడ్డి**
**పత్తి, వరి పంటల్లో చీడపీడల నివారణపై అవగాహన**



**తిర్యాణి 19:** రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలను పాటిస్తూ సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి వినయ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చింతపల్లి రైతు వేదికలో పత్తి, వరి పంటల్లో చీడపీడలు, తెగుళ్ల యాజమాన్యం, ఎరువుల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పశుపోషణ, కోళ్ల పెంపకం, కూరగాయలు, పండ్ల తోటలను చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. పత్తిలో తెల్లదోమ, త్రిప్స్, పచ్చదోమ, పింక్ బోల్‌వార్మ్ వంటి చీడపీడలను ప్రారంభ దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని, పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయశాఖ సూచించిన సమగ్ర పురుగు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. వరిలో కాండం తొలిచే పురుగు, ఆకుముడత పురుగు, దోమతో పాటు అగ్గితెగులు, మచ్చతెగులు, షీత్‌బ్లైట్ తెగుళ్లను గుర్తించి సకాలంలో నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా పంటకు అవసరమైన ఎరువుల వివరాలను తెలుసుకుని వాటిని బుక్ చేసుకోవాలన్నారు. అవసరానికి మించి ఎరువులు, పురుగుమందులు వాడకుండా శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిక్రం కృష్ణారావు, ఏఈఓలు కార్తిక్, ముత్తయ్య, రైతులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కన్నఅన్నదానం గొప్ప

**తాసిల్దార్ దాసరి రాజ మల్లయ్య ఎస్సై కే.రాజు**




**రామడుగు19:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రామడుగు గ్రామంలో మాల సంఘం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ అన్నదానానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై కే రాజు తాసిల్దార్ దాసరి రాజ మల్లయ్య మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని కృపతో ఏటా ఈ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని తెలిపారు. కేవలం పూజలు భజనలకే పరిమితం కాకుండా 'అన్నదానం మహాదానం'అనే సంకల్పంతో ప్రతి ఒక్కరికీ స్వామివారి ప్రసాదాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు. స్వచ్ఛంద సేవకులు పూర్తి సహకారాన్ని అందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన వేదిక వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు స్వయంగా వడ్డించి, క్రమశిక్షణతో ప్రసాద వితరణ సాగేలా పర్యవేక్షించారు. అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు భక్తులకు సహకరించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మొయిజ్, 14వ వార్డ్ మెంబర్ సిరికొండ పల్లవి సాయి ఉత్సవ కమిటీ మెంబర్స్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డబుల్ ఇళ్లకు అవసరమైన మరమ్మత్తులు చేయించండి

**నీరు, విద్యుత్, రోడ్డు వంటి కనీస వసతులు తప్పనిసరిగా కల్పించాలి**

**కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ సెప్టెంబర్ 19:** కరీంనగర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు అవసరమైన మరమ్మతులు చేయించి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో గృహ నిర్మాణ శాఖ, ఆర్ అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలు శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. ఇళ్ల వద్ద ప్రస్తుత పరిస్థితి, అవసరమైన మరమ్మత్తులు, కల్పించాల్సిన నీటి, విద్యుత్, రోడ్డు తదితర కనీస సౌకర్యాల గురించి చర్చించారు. అర్హులకు ఇల్లు అందించిన తర్వాత సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు ముందస్తుగా చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డీఈ ప్రవీణ్, ఆర్అండ్ బీ డీఈ శ్రీకాంత్, జేఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై నిర్లక్ష్యం వద్దు

**గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ**
**జైనూర్ మండలంలోని పలు ఆశ్రమ పాఠశాలల సందర్శనం**





**,జైనూర్ 19:** ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. శనివారం జైనూర్ మండలంలోని పానాపటార్, మార్లవాయి, కోహినూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల పరిసరాలు, వసతి గదులు, భోజన ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లను పరిశీలించారు. పానాపటార్ ఆశ్రమ పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పరిసరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి చదువు, ఆరోగ్యం, వసతి, భోజనం, తాగునీరు తదితర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పానాపటార్, మార్లవాయి, కోహినూర్ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అశోక్, ధారాసింగ్, నాందేవ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జువ్వాజి దంపతుల ఆధ్వర్యంలో అన్నవితరణ



**తిర్యాణి 19:** మండల కేంద్రంలోని భీమారం పాత హనుమాన్ మందిరం వద్ద జువ్వాజి జ్యోతి అనిల్‌గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో శనివారం అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం అన్నదాత జువ్వాజి అనిల్‌గౌడ్, స్థానిక సర్పంచ్ మడావి రాజేష్‌ను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి రెవిన్యూ, అటవీ, ఐ బి శాఖల అధికారులు కృషి చేయాలి.



**జయశంకర్ భూపాలపల్లి,సెప్టెంబర్ 19:** జిల్లాలో అటవీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖల పరిధిలోని సమస్యలను పరస్పర సమన్వయంతో పరిష్కరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లాలో అటవీ భూముల సరిహద్దులు, భూ రికార్డుల నిర్వహణ, ఆక్రమణల నియంత్రణ, చెరువులు, సరస్సుల పరిరక్షణతో పాటు పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా చేపడుతున్న సర్వే ఆధారంగా అటవీ భూముల విస్తీర్ణం, సర్వే నంబర్లు, సరిహద్దుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా స్పష్టమైన రికార్డులను సిద్ధం చేయాలని తెలిపారు. కొత్తగా అడవులను నరికివేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, అక్రమంగా చెట్ల నరికివేతకు పాల్పడే వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పట్టా భూములు కలిగి ఉన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అదే సమయంలో కొత్తగా జరిగే ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు సంబంధించిన అంశాలపై సబ్‌డివిజన్ స్థాయిలో ఆర్‌డీవో, ఎఫ్‌డీవోల కమిటీల ద్వారా అసైన్‌మెంట్ భూముల వివరాలను సేకరించి, జిల్లా కమిటీ ఆమోదంతో ప్రభుత్వానికి నివేదికలు పంపే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.పూజారులకు అవసరమైన వసతులతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు.పాండవుల గుట్ట సహజ, చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి పనులు చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని వెట్‌లాండ్స్‌ను గుర్తించి వాటి హద్దులను డీమార్కేషన్ చేయాలని రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. నీటి వనరుల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలోని పాండవుల గుట్ట ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పాండవుల గుట్టలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పర్యాటకుల సౌకర్యార్థం టెంట్లు, రహదారి మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో పర్యాటకులు అక్కడే విడిది చేసేలా పర్మినెంట్ కాటేజీల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అటవీ శాఖ అధికారి కిష్టా గౌడ్, ఆర్‌డీఓ హరికృష్ణ, నీటిపారుదల శాఖ అధికారులు తధితరులు పాల్గొన్నారు.

# పట్టణ సమగ్ర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.



**జయశంకర్ భూపాలపల్లి.సెప్టెంబర్ 19:** జయశంకర్ భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. పట్టణంలో రహదారుల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి, ట్రాఫిక్ సిగ్నల్స్ పునర్వ్యవస్థీకరణ, తాగునీటి పైప్‌లైన్లు, విద్యుత్ లైన్ల తరలింపు తదితర అంశాలపై శనివారం ఐడీఓసీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్, అదనపు కలెక్టర్ మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, పబ్లిక్ హెల్త్, సింగరేణి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న రహదారుల విస్తరణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి కృష్ణా కాలనీ వరకు, అంబేద్కర్ జంక్షన్ నుంచి ఓసీ-2 వరకు రహదారి విస్తరణ పనులకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యుత్ స్తంభాల తరలింపునకు అంచనాలురహదారి విస్తరణ పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి, వాటిని తరలించేందుకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సిద్ధం చేసిన అంచనాలను మున్సిపల్ కమిషనర్‌కు అందించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.విస్తరణ పనులకు అడ్డుగా ఉన్న మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, సింగరేణి, జెన్‌కోకు సంబంధించిన నీటి పైప్‌లైన్లను గుర్తించి, వాటి మార్పునకు అవసరమైన అంచనాలను తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డా బిఆర్ అంబేద్కర్, కృష్ణ కాలనీ రాజీవ్ సర్కిల్, ఓసి 2, హనుమాన్ జంక్షన్, బస్టాండ్, మంజూరు నగర్ కూడళ్ల అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయాలని స్పష్టం చేశారు.భూపాలపల్లి పట్టణాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టినఅభివృద్ధి పనుల్లో జాప్యం చేయొద్దని పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంజూరైన పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల పనుల్లో జాప్యం జరగకూడదని, అవసరమైన సాంకేతిక అనుమతులు, అంచనాలు, వర్క్ స్లిప్పులు తదితర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక నిధులను సమర్థంగా వినియోగించి భూపాలపల్లి పట్టణ రూపురేఖలు మారేలా సమగ్ర అభివృద్ధి చేపట్టాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూట్రాఫిక్ సిగ్నల్స్ పునర్వ్యవస్థీకరణరహదారుల విస్తరణకు అనుగుణంగా పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అంచనాలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అటవీ అధికారి కిష్టా గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కమిషనర్ ఉదయ్ కుమార్, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, విద్యుత్తు, పీఆర్, ప్రజారోగ్య, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు, ప్రశాంత వాతావరణంలో నిర్వహించండి.

## గణేష్ మండపాలను సందర్శించిన ఖని ఏసీపీ




**గోదావరిఖని19:** శుక్రవారం సాయంత్రం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాలను గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ కృష్ణకుమార్‌తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులతో మాట్లాడి, ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.అనంతరం ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ, 23-09-2026 బుధవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రలో నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.నిర్వాహకులకు ముఖ్య సూచనలునిమజ్జన శోభాయాత్రలో పోలీసులు సూచించిన మార్గం, సమయాలను తప్పనిసరిగా పాటించాలి.శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.డీజేలకు అనుమతి లేదు. నిబంధనలకు అనుగుణంగా మాత్రమే సౌండ్ సిస్టమ్‌ను వినియోగించాలి.సౌండ్ సిస్టమ్ వినియోగంలో నిర్దేశిత సమయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలి.. శోభాయాత్రలో అశ్లీల, రెచ్చగొట్టే పాటలు లేదా నినాదాలు చేయరాదు.గణేష్ మండపాలు, శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో విద్యుత్ భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలి.. శోభాయాత్రలో పాల్గొనే యువత మద్యం సేవించి పాల్గొనరాదు.

గణేష్ విగ్రహాలను తరలించే వాహనాలపై అధిక సంఖ్యలో వ్యక్తులు,చిన్న పిల్లలు ఎక్కకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి.

నిమజ్జనం సందర్భంగా పోలీసులు, ఇతర శాఖల సిబ్బందికి నిర్వాహకులు పూర్తిగా సహకరించాలి.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే లేదా అవాంఛనీయ ఘటనలకు దారితీసే చర్యలకు పాల్పడకుండా సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలి.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గణేష్ ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఏసీపీ ఎం.రమేష్ కోరారు.

## వాంకిడి పోలీస్ స్టేషన్లను సందర్శించిన కాళేశ్వరం

# జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా






**,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 19:** కాళేశ్వరం జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ శనివారం ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్, వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ పుష్పగుచ్ఛం అందించి డీఐజీకి స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అధికారులతో కలిసి సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీఐజీ, వాటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని అధికారులకు సూచించారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా భద్రపరచడంతో పాటు, వాటికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేసి నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, రికార్డులు, ఫైళ్లు, పత్రాలను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం సర్కిల్ పరిధిలో నమోదైన తీవ్రమైన నేరాల కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్‌లో ఉన్న విచారణ కేసులకు సంబంధించిన ఫైళ్లను డీఐజీ పరిశీలించారు. ఆయా కేసుల్లో దర్యాప్తు పురోగతి, కేసుల ప్రస్తుత స్థితి, నిందితుల అరెస్టులు, పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను సర్కిల్ ఇన్స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ సిబ్బంది కిట్‌ను పరిశీలించి, వారి శాఖాపరమైన అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, నేరాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని ఆధారాలను సేకరించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, న్యాయస్థానాల్లో కేసుల పురోగతికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డీఐజీ సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని డీఐజీ అంబర్ కిషోర్ ఝా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణనాథుల ఆశీస్సులు అందరిపై ఉండాలి

**కందుల సంధ్యారాణి**



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామగుండం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి సందర్శించారు. మండపాల్లో కొలువుదీరిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు, భక్తులతో కలిసి గణపతి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని గణనాథుని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించి, నిర్వాహకులను అభినందించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించడానికి దోహదపడుతున్నాయని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య , గట్టు శ్రీనివాస్,పాలకుర్తి మండల అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్ 8 ఇంక్లైన్ కాలనీ మండల అధ్యక్షులు ఆకుల శశి, మూకిరి రాజు,గంధం ఆంజనేయులు, జక్కన బాలు,మీస వికాస్, పైడిపల్లి విజయ్ గౌడ్, చరణ్, బడుగు జలంధర్, గోపు రామన్న, మేడం రాజు తదితరులు పాల్గొన్నారు..

# సొంత ఇల్లు లేని వారికి ఇందిరమ్మ గృహాలు.



**కమాన్‌పూర్,సెప్టెంబర్ 19:** సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎస్ అన్వర్ అన్నారు. సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తూ, నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. దీంతో ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల్లో ఆశలు చిగురిస్తున్నాయి.కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో మొత్తం 86 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. ఇందులో తొలి విడతగా 53 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు శనివారం అందించగా, పలువురు ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలను చేపట్టి తుది దశకు తీసుకొచ్చారు. తాజాగా శనివారం మరో 21 మంది అర్హులైన లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్, కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో భరోసానిచ్చిందన్నారు. ప్రొసీడింగ్ కాపీలు అందడంతో నిర్మాణ పనులను వేగవంతం చేసుకునే అవకాశం కలిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన ఇళ్లను నిర్మించుకుంటామని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమ సొంతింటి కలను సాకారం చేసుకునే అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్ల ఎంపిక, అమలు ప్రక్రియలో సహకరిస్తున్న ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులకు, స్థానిక నాయకులకు కూడా ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా మరింత సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ మాట్లాడుతూ.. మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు కూడా త్వరగా ప్రొసీడింగ్ కాపీలు అందేలా కృషి చేస్తానన్నారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతమైతే పేద కుటుంబాలకు శాశ్వత నివాస వసతి కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాండ్ల మోహన్, మల్యాల తిరుపతి, పిల్లి శేఖర్, గడప కృష్ణమూర్తి, కిషన్ రెడ్డి భూంపెల్లి రాజయ్య, మల్యాల మహేష్ గౌడ్, రఫీక్ సోహెల్,నగునూరి నరసయ్య, చాట్ల రాయమల్లు, మేడగొని విజయ్,చాట్ల గట్టయ్య, చింతపండు మధు, యూసఫ్ లల్లు,బొజ్జ రాజా సాగర్,మెరుగు కుమార్, పంచునూరి రాజ్ కుమార్, వేడగొని సత్యమ్మ, బోగే లక్ష్మి,దాసరి రాజేష్, గెల్లు లింగయ్య,ఆడెపు రాజేష్, గుంజపడుగు రవీందర్, జంగపెల్లి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు